




19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 13 మార్చి 2026 పేజీలు 11


### ప్రజల సమస్యల పరిష్కారానికి

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

- కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన ఉంటుంది
- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12):** ప్రజల సమస్యల పరిష్కారానికిప్రజాపాలన ప్రగతి ప్రణాలిక ఎంతగానో దోహదపడుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణ కేంద్రంలో నర్సింగ్ ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ లకు శిక్షణ మరియు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన నూతన సర్పంచ్ లు మరియు పురపాలక సంఘం ఎన్నికలలో విజయం సాధించి ఎన్నికైన

మిగతా 3లో



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





## ప్రజాప్రతినిధులు, అధికారులు

# కలిసి పనిచేస్తే అభివృద్ధి

రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 12) :** ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యతలు ఉన్నాయని, ప్రజలతో మమేకమై పనులు చేసినప్పుడే ప్రజల మన్ననలను పొందుతారని అన్నారు. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను

మిగతా 3లో






# మహిళల గోడు వినేందుకు మల్కాజిగిరికి జాతీయ మహిళా కమిషన్

- మహిళల గోడు వినేందుకు మల్కాజిగిరికి జాతీయ మహిళా కమిషన్
- చైర్‌పర్సన్ విజయ రహత్కర్ సమక్షంలో మహిళా జన్ సున్వాయ్
- గృహహింస, వేధింపులు, సైబర్ నేరాలపై ఫిర్యాదుల విచారణ




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12):** దేశం నలుమూలల నుండి జాతీయ మహిళా కమిషన్‌కు అనేక ఫిర్యాదులు వస్తున్నప్పటికీ బాధిత మహిళలందరూ ఢిల్లీ వరకు వెళ్లడం సాధ్యం కాదని, అందుకే మహిళల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించేందుకు "జాతీయ మహిళా కమిషన్ మీ చెంతకు" అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ తెలిపారు. గురువారం మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో

మిగతా 3లో

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో...

# ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి




**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 12) :** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారం గ్రామంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సర్పంచ్‌లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ కొత్త సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు సమయాన్ని వృధా చేయకుండా గ్రామాభివృద్ధికి సమయాన్ని వెచ్చించాలని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అమలు చేసేలా ఎక్కడ




ఐడీ కార్డులను అందజేస్తున్న కలెక్టర్

ఎలాంటి వైరుధ్యాలు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం

మిగతా 3లో



## ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు ప్రతీకలుగా నిలుస్తాయి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 12) ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు ప్రతికలుగా నిలుస్తాయని జిల్లా మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్ అన్నారు. నేడు శుక్రవారం సాయంత్రం పట్టణ కేంద్రంలోని కళ్యాణి గార్డెన్లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఖలీల్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షను ఆచరించే ముస్లిం మైనార్టీలకు ఇచ్చే ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మైనార్టీలు, వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఖలీల్ విజ్ఞప్తి చేశారు.

# ఇంద్రా నగర్‌లో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం

## - ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:12): మండల పరిధిలోని ఇంద్రా నగర్ లో గురువారం నాడు ఉదయం చాకలి కరుణా వతి భర్త యాదయ్య ల ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం చేశారు ఈ కరక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంద్రం పల్లి రాజు, ఇళ్లు యజమానులు చాకలి కరుణా వతి భర్త యాదయ్య కలసి ఘనంగా పూజలు చే సి గృహప్రవేశం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆయన తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు హరువులైన ప్రతి యొక్క నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న చొరవతో చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారని ఆయన తెలిపారు. నిరుపేదల కళ నెరవేరిందని ఆయన అన్నారు. మళ్లీ రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అని ఆయన అన్నారు. ఇంకా నిరుపేదల ను ఆదుకుంటానని ఆయన అన్నారు అని తెలిపారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్ లలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి గా అమలు చేస్తున్న మని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత అర్ టి సి బస్ లో ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతీ ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీగా ఇస్తున్నామని రాజు తెలిపారు. ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్న మని ఆయన అన్నారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. శేకర్ మాట్లాడుతూ మా గ్రామానికి 9 లక్ష ల రూపాయలతో ఐ మాక్స్ లైట్ల అమరిక కోసం, గ్రామములో వెలుగులు విరజిమ్మే విధంగా మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న హామీతో మొన్ననే వీధిలైట్లు కు భూమి పూజా చేశారు అని శేకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిట్యాల చెన్నయ్య, గద్దె శేకర్, ఇదిగి తేజస్విని, షాద్ నగర్ మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి, గుల్లం పల్లి ఆంజనేయులు, వీరన్న పెట్ సలీమ్, పాద్మరం నర్సింలు, జిల్లేడు ఏళ్ళేశ్వర్, జిల్లేడు ఎం. సత్తయ్య, గాలి గూడెం మాజీ సర్పంచ్ యాదయ్య, రావి ర్యల ఉపసర్పంచ్ జంగయ్య, మోరం బావి నర్సింలు, కావాలి వెంకటయ్య, పొట్ల లక్ష్మణ్, పొట్ల రాములు, మదునాల యాదయ్య, ముత్యాల చంద్రయ్య, వాసు, ఎం. శివరాజ్, ఇప్పా అశోక్, కావాలి శ్రీను, చాకలి బాలు, కుమ్మరి నర్సింలు, ఇదిగి శంకర్, మాధునాల వెంకట దాసు, కుమ్మరి లింగం, శేకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన సంపత్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామ పంచాయతీ సంగాయిపల్లి గ్రామానికి చెందిన తాడెం నరేష్ మిడ్జిల్ నుండి వెల్‌జాల్ వైపు బైక్‌పై వస్తుడగా అకస్మాత్‌గా రోడ్డుపైకి వచ్చిన అడవి పందులు బైక్‌ను డీ కోట్టడంతో బైక్ పైన ప్రయాణిస్తున్న నరేష్ రోడ్డుపై ప్రమాదకరంగా పడటంతో నరేష్ భుజం, కుడి చేయ్యి ఫ్యాక్చర్ కావడంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ నాయకులు పబ్బ సంపత్ కుమార్ గురువారం ఆసుపత్రికి చేరుకొని నరేష్‌ను పరమార్శించి అతనికి మనోధైర్యం కల్పిస్తు కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపత్, వార్డు సభ్యులు కాకి రాంచంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## గాయత్రినగర్‌లో ఘనంగా ముగిసిన శ్రీ శారదా లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు

### అంతిమ ఘట్టంగా లక్ష పుష్పార్చన భక్తులతో కిటకిటలాడిన దేవాలయం

బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 12): బడంగ్ పేట్ సర్కిల్లో జిల్లెలగూడ59 డివిజన్ పరిధిలోని గాయత్రినగర్‌లో ఉన్న శ్రీ శారదా లక్ష్మి నరసింహస్వామి వారి దేవాలయంలో నిర్వహించిన అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం (12-03-2026) అత్యంత భక్తి భావంతో, ఆధ్యాత్మిక వైభవంతో ముగిశాయి. బ్రహ్మోత్సవాల చివరి రోజు అంతిమ ఘట్టంగా నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ పుణ్య కార్యక్రమం పరమ పూజ్య శ్రీ మజ్జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ స్వయం ప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహాస్వాముల వారి ఆద్వర్యంలో ఎంతో వైభవంగా జరిగింది. వేద మంత్రోచ్చారణల నడుమ, పుష్పాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తి పరవశంతో మార్మోగింది. ఈ సందర్భంగా మహా దేవదేవుడైన శ్రీ శారదా లక్ష్మినరసింహస్వామి వారి దర్శనం అనంతరం, మహాస్వాముల వారి ఆశీర్వాదాన్ని పలువురు ప్రముఖులు స్వీకరించారు. ముఖ్యంగా మాజీ ఫ్లోర్ లీడర్ మీర్ పేట్ కార్పొరేటర్ చల్లా కవితా బాల్‌రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాస్వాముల ఆశీర్వాదం తీసుకుని భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శారదా లక్ష్మినరసింహ స్వామివారి దేవాలయ సేవా ట్రస్ట్ సభ్యులు కూడా పాల్గొని పూజలను విజయవంతం చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు డి. వెంకటేశ్వరరావు , సెక్రటరీ జనరల్ బీరం రాజేశ్వర్ రెడ్డి , అలాగే కిశోర్ రెడ్డి , మల్లా రెడ్డి , వెంకటేశ్ , ప్రేమ్ చంద్ర్ రెడ్డి , బీరం భాస్కర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి సేవలందించారు.

బ్రహ్మోత్సవాల చివరి రోజు కావడంతో పరిసర ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలి వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు. వేద పండితులు నిర్వహించిన పూజా కార్యక్రమాలు, మంత్రోచ్చారణలు ఆలయ వాతావరణాన్ని మరింత ఆధ్యాత్మికంగా మార్చాయి. మొత్తానికి, భక్తుల అఖండ విశ్వాసం, సేవా ట్రస్ట్ సభ్యుల కృషితో నిర్వహించిన ఈ అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు గాయత్రినగర్ ప్రాంతంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ ఘనంగా ముగిశాయి.





## అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి**



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్ 12) ఉచిత అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. గురువారం

పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఆవరణలో నూతన అంబులెన్స్ వాహనాన్ని నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అంబులెన్స్ సేవలను ప్రజలు అత్యవసర పరిస్థితులు ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవ సమయాలలో సద్విని చేసుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. రాబోవు రోజులలో సమాజ సేవ లో భాగంగా నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కొరకు సర్పంచ్‌లతో కలెక్టర్ సమావేశం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 12): గ్రామాల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచ్‌లు చేపట్టవలిసిన విధివిధానాలపై గురువారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సర్పంచ్‌లతో సమావేశమయ్యారని కడ్తాల్ మండలం మైసిగండి సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు హాజరుకాగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు మౌళిక వసతుల కల్పన, గ్రామపంచాయతి ఆదాయ వనరుల పెంపుకు సర్పంచ్‌లు, పాలకవర్గాలు చేయాల్సిన కృషిని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అధికారులు వివరించినట్లు మైసిగండి సర్పంచ్ వివరించారు.




## పి ఎం నరేంద్ర మోడీ, పి ఎం కిషాన్ 22వ విడత నగదు బదిలీ ఆవిష్కరణ

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:12): మండల పరిధిలోని 3 రైతు వేదికల్లో శుక్రవారం నాడు సాయంత్రం 5 గంటల సమయంలో ఆయా రైతు వేదికల్లో నీ ఆయా గ్రామాల రైతులు అందరూ హాజరు కావాలని మండల వ్యవసాయాధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం పి ఎం కిసాన్ 22 వ విడత పెట్టు బడి కి నగదు బదిలీ ఆవిష్కరణ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమానికి మండల కేంద్రం లో నీ రైతు వేదిక వద్దకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మండలంలో నీ అన్ని గ్రామాల లో నీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామపంచాయతీ కర్యవర్గాల సభ్యులు, ఆయా శాఖాధికారులు, మీడియా సోదరులు అందరూ హాజరు కావాలని వ్యవసాయాధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు - ఐదో వార్డ్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము



అమనగల్లు మేజర్ న్యూస్ (మార్చ్12) ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని మునిసిపాలిటీ ఐదో వార్డ్ కౌన్సిలర్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము అన్నారు. పట్టణంలోని మానస గార్డెన్లో గురువారం బురాన్, జహంగీర్ ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక మసీదులలో ప్రార్ధనల అనంతరం ముస్లింలు విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామును శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సయ్యద్ ఖలీల్,మాసూమ్, గౌస్, ఖాదర్ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ విజయ్ కృష్ణ, కోట్ల వెంకటేష్, సంజీవ్ కుమార్, జహంగీర్, అఫ్జల్, మహబూబ్, జబ్బార్, అలీ, బాబా, నయీం, అబ్బు, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల గోడు వినేందుకు మల్కాజిగిరికి జాతీయ మహిళా కమిషన్

మొదటిపేజీ తరువాయి...

మహిళలపై జరుగుతున్న నేరాలకు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు "మహిళా జన్ సున్వాయ్" (ప్రజా విచారణ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఏసీబీ డీజీ చారుసిన్హా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, హైదరాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్) ఎం. శ్రీనివాస్, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ విజయ రహత్కర్ మాట్లాడుతూ... జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమానికి మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ మరియు జిల్లా యంత్రాంగం అందించిన సహకారం అభినందనీయమని తెలిపారు. జాతీయ మహిళా కమిషన్ మరియు స్థానిక యంత్రాంగం కలిసి పనిచేస్తే మహిళల సమస్యలకు త్వరితగతిన న్యాయం అందించవచ్చని పేర్కొన్నారు. దేశం నలుమూలల నుండి మహిళలపై జరిగే అన్యాయాలకు సంబంధించిన అనేక ఫిర్యాదులు జాతీయ మహిళా కమిషన్‌కు అందుతున్నాయని, అయితే బాధిత మహిళలందరూ ఢిల్లీకి రావడం సాధ్యం కాకపోవడంతో కమిషన్ స్వయంగా రాష్ట్రాలు,



మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయ రహత్కర్, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర అధికారులు

జిల్లాలకు వెళ్లి వారి సమస్యలను వినేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 100కు పైగా మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 నుండి 13 వరకు దేశవ్యాప్తంగా సుమారు 500 జిల్లాల్లో మహిళా జన్ సున్వాయ్ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా సుమారు 15 వేల నుంచి 20 వేల కేసులను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన 30 ఫిర్యాదులు మరియు అదనంగా 5 వాక్..ఇన్ ఫిర్యాదులు స్వీకరించబడినట్లు తెలిపారు. గృహ హింస, వేధింపులు, విడిచిపెట్టడం, సైబర్ నేరాలు వంటి అంశాలకు సంబంధించిన కేసులను సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలపై నేరాలు పెరుగుదల నేపథ్యంలో ఎన్‌సీఆర్‌బీ...2023 గణాంకాలను ప్రస్తావిస్తూ, సమయానికి దర్యాప్తు జరగడం, శాఖల మధ్య సమన్వయం మెరుగుపరచడం, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలను కఠినంగా అమలు చేయడం అవసరమని సూచించారు. ముఖ్యంగా పోష్ చట్టం మరియు గృహ హింస నిరోధక చట్టం అమలును మరింత బలోపేతం చేయాలని చెప్పారు. మహిళలపై పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ మరియు జిల్లా యంత్రాంగం మహిళల సమస్యలను పరిష్కరించేందుకు చేస్తున్న కృషిని చైర్‌పర్సన్ ప్రశంసించారు. మహిళల భద్రత, గౌరవం మరియు న్యాయానికి పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని జాతీయ మహిళా కమిషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్, మల్కాజిగిరి ఎంఆర్ఓ సీతారాం, జిల్లా మహిళా సంక్షేమ అధికారి శారద, డిఆర్డీఓ సాంబశివరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్.సీ. ఉమాగౌరి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, జిల్లా హౌజింగ్ అధికారి రమణమూర్తి, పోలీస్ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, అధికారులు

## కలిసి పనిచేస్తే అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి...

తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారిశుధ్యంపై దృష్టి సారించాలని, మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు.

రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులందరూ కలిసి పనిచేసి అభివృద్ధి, సంక్షేమాన్ని సాధించాలని కలిసికట్టుగా పనిచేస్తే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. అభివృద్ధితో పాటు, రోడ్డు భద్రత ,యువత మత్తుపదార్థాల బారిన పడకుండా ఉండడం, తదితర సామాజిక అంశాలపై కూడా దృష్టి సాధించాలని తెలిపారు. రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ టి.కె.శ్రీదేవి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ ఛైర్మన్లకు, కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని, ప్రజల కోసం పనిచేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు ప్రజల సమస్యలు తెలుస్తాయని, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో మమేకమై ప్రజలకు సౌకర్యాలు, సేవలు కల్పించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఉగాదికి సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమానికి చర్యలు తీసుకోవాలని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ప్రకారం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేసే పలు ప్రభుత్వ పథకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, వీడియోల ద్వారా మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కూరగాయల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో...

## ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

మొదటిపేజీ తరువాయి...

అవుతుందన్నారు. 99 రోజుల పాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్స్, అధికారులు నివృత్తి చేస్తారన్నారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. చేవెళ్ల శాసన సభ్యులు కాలె యాదయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించి వారిని పథకాల అమలులో భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందజేసేందుకు తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఐడీ కార్డులను, 99 రోజుల ప్రణాళిక బుక్స్ అందజేయడం జరిగింది.అనంతరం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలోని 10 ప్రధాన అంశాలను సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డిపివో సురేష్ మోహన్, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి...

మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లకు స్పీకర్ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైనమిక్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో, దేశంలో పెద్ద స్థాయికి ఎదిగిన ప్రజాప్రతినిధులు ఎక్కువ మంది సర్పంచ్ లుగా, కౌన్సిలర్లు గా రాజకీయ జీవితం ప్రారంభించిన వారేనని, నేను కూడా ఎంపీటీసీ గా రాజకీయ జీవితం ప్రారంభించి ఎంపీపీగా తదుపరి శాసనసభ్యునిగా, మంత్రిగా, ఇప్పుడు రాష్ట్రంలో శాసన వ్యవస్థలో అత్యంత ఉన్నతమైన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్నానని తెపుతూ...కింది స్థాయి నుండి వచ్చిన ప్రజాప్రతినిధులకు సామాజిక అంశాలు, పేదలకు అందించాల్సిన సేవలపై ఎక్కువ అవగాహన ఉంటుంది దని ఆయన అన్నారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించే బాధ్యత స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై ఉంటుందని,ఇక్కడ ఎన్నికైన సర్పంచ్ లు, చైర్మన్లు, కౌన్సిలర్లలో ఎక్కువ మంది కొత్తవారే కాబట్టి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మీ విధులు, మీరు చేయవలసిన పనులపై మీకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని తద్వారా మీరు ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలను అందించగలుగుతారని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు రెండు కళ్ళ లాంటి వారు, అదేవిధంగా బండికి రెండు చక్రాల లాంటి వారని కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. పథకాలు సమర్థవంతంగా ప్రజలకు అందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని స్పీకర్ సూచించారు. ఇప్పుడు గెలిచిన సర్పంచ్‌లు, చైర్మన్లు, వార్డుల సభ్యులు అదృష్టవంతులు, రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన నడుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పరిపాలన జరుగుతున్న దని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు పదవిలో ఉన్న మీ ద్వారా అమలవుతాయి కాబట్టి మీకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ , సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇళ్ళు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, డ్వాక్రా మహిళలకు ఉచిత రుణాలు వంటి సంక్షేమ పథకాల అమలు గురించి అందరికీ అవగాహన కలిగించి అర్హులైన వారందరికీ అందే విదంగా పనిచేయాలని ఆయన తెలిపారు. తులం బంగారం, మహిళలకు ఆర్థిక భరోసా, పెన్షన్ల డబ్బులు పెంచడం వంటి వాటి గురించి మిమ్మల్ని ప్రజలు అడిగినప్పుడు మీరు వారికి అర్థమయ్యే విదంగా గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు, ఆర్థిక విధ్వంసం, ఇప్పుడు నెలకు 6500 కోట్ల రూపాయలు మిత్తి కడుతున్న విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని, ఆర్థిక పరిస్థితులు చక్కబడగానే త్వరలోనే ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.వేలు, లక్షల మందిలో ఒక్కరికి ప్రజాప్రతినిదులుగా ఎన్నికయ్యే అవకాశం వస్తుంది, మీకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజల మనసులో నాటుకుపోయే విదంగా పనిచేయాలని సూచించారు.ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ కలిసి సమిష్టిగా గ్రామాలను, వార్డులను అభివృద్ధి చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందించాలని తెలిపారు.వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి, స్పీకర్ వంటి ఉన్నత స్థానాలలో ఉన్నామని నిధులు మంజూరు చేయించే బాధ్యత మాదని సమర్థవంతంగా ఖర్చు చేసే బాధ్యత ప్రజాప్రతినిధులదని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం, సహకారం అవసరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేవిధంగా కృషి చేస్తామన్నారు. గ్రామ సభల్లో ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరించబడతాయని కలెక్టర్ తెలిపారు. తాండూర్ శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు సేవచేయడం అదృష్టంగా భావించాలన్నారు. 99 రోజులుగా నిర్వహించే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు జవాబుదారీ తనంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహమేహర, అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, జడ్పీ సీఈవో సుధీర్, డి మంగిలాల్, ఆర్డీవో వాసు చంద్ర, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లు గద్దం అనన్య, పట్లోళ్ల నీరజ, రజిత లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఉచిత గాలి కుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి: పశు వైద్యాధికారిణి డాక్టర్ గీత

మోమిన్ పేట్ ,మేజర్ న్యూస్( మార్చి 12): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచిత ఇచ్చేగాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ గీత అన్నారు. గురువారం మోమిన్ పేట్ మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి, ఎన్కెపల్లి గ్రామాల్లో 110 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధులను నివారించేందుకు, గాలికుంటు నివారణ టీకాలను పశువులకు వేయడం జరిగిందన్నారు.ఆయా గ్రామాల్లో పశువులు ఉన్న రైతులు తమ తమ పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను వేయించుకొని పశువులను వ్యాధులనుండి కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సురేందర్, శివ కుమార్, మండల పశువైద్య సిబ్బంది, మరియు , ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
13 మార్చి 2026

# ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రలో కేంద్ర ప్రభుత్వం

## ఐద్వా తెలంగాణ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 12): జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పేర్లు మార్చిన కేంద్రం ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేయాలనే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కందుకూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంకగల్ల కుమార్ అధ్యక్షతన ఉపాధి హామీ పథకం పనిచేసే ప్రదేశానికి వెల్లి కూలీలతో మల్లు లక్ష్మీ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలలో కూలీలు ఉపాధి పనికి పోతున్న కూలీలకు కూలీ డబ్బులు రావడం లేదన్నారు.అసలే ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేదలకు తినడానికి తిండి లేదన్నారు. ఉపాధి హామి చట్టం 2005 సంవత్సరం తెచ్చిన చట్టాన్ని నూతనంగా తెచ్చిన వీబీ రామ్ జీ 2025/197 చట్టాన్ని తీసివేసేందకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని చట్టం రక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎర్ర జెండా పోరాటంతో 2005లో వచ్చిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి చట్టంలో సమాన పని సమాన వేతనం కల్పించాలని వికలాంగులకు, నిరుద్యోగులు 100 రోజులు పని కల్పించాలన్నారు.కూలీలకు పని ప్రదేశాలలో సరైనా వసతులు కల్పించడం లేదని, ఏదో సాకులతో పని దినాలు తగ్గిస్తూ చట్టాన్ని రూపు మాపాలని చూస్తుందని ఆమె పేర్కొన్నారు.బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ శక్తుల బొజ్జలు నింపడం కోసం స్వాతంత్ర్య సమరయోధుడు మహాత్మగాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసివేసి వీబీ రామ్ జీ 2025/197 చట్టాన్ని తీసుకువచ్చిందని ఇది పూర్తిగా కేంద్ర పరిధిలో ఉన్నా 40 శాతం ఆర్థిక భారం మోపి చట్టాన్ని పూర్తిగా తీసువేయాలనే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. చట్టాన్ని కాపాడుకోవడం కోసం ఈ నెల 25న కలెక్టర్ కార్యాలయం వద్ద దర్నాకు పెద్ద ఎత్తున కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు మస్కు అరుణ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పెరుమల్ల అంజయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్,సీఐటీయు జిల్లా నాయకులు బుద్దీరపు శ్రీనివాస్,మండల కార్యదర్శి బాల్‌రాజ్,గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు రాయికంటి శేఖర్,సురేష్,భూమేష్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ చీఫ్ రామచంద్రరావును సన్మానించిన చీకోటి ప్రవీణ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్( మార్చి 12): భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన చీకోటి ప్రవీణ్ గురువారం రాష్ట్ర అధ్యక్షులు రాచచంద్రారావుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యాయలంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్, కృష్ణ యాదవ్,రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

## - చేవెళ్ల ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి12)ః అగ్ని ప్రమాదాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని చేవెళ్ల ఫైర్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి సూచించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెలోని సంస్కృతి స్కూల్‌లో విద్యార్థులు, సిబ్బందికి అగ్నిమాపక భద్రతపై అవగాహన కల్పించేందుకు ఫైర్ సేఫ్టీ అవేర్‌నెస్ డెమో కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటిని ఎలా నివారించాలి అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. అగ్నిప్రమాదాలకు కారణమయ్యే సాధారణ అంశాలు, వాటిని నివారించేందుకు పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిని ఎలా అదుపులోకి తేవాలి, ఫైర్ సేఫ్టీ పరికరాలను ఎలా వినియోగించాలి అనే విషయాలపై ప్రత్యక్ష ప్రదర్శన చేపట్టి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై భద్రత చర్యల ప్రాముఖ్యతను అధికారులు విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమాన్ని ఫైర్‌స్టేషన్ సిబ్బంది ప్రశాంత్, గోపాల్, నరసింహా, శివకుమార్ నిర్వహించి విద్యార్థులకు ఉపయోగకరమైన భద్రత సూచనలు అందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏ.శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రెహానా పాల్గొన్నారు.

# దుకాణదారులు పరిశుభ్రత పాటించాలి




మంచాల, మేజర్‌న్యూస్( మార్చి 12): దుఖానదారులు పరిసరాలు పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్ మానిపాటి శోభ, ఉపసర్పంచ్ నూకం విజయ్ కుమార్‌లు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆరుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో దుకాణదారులు మాసం,చేపలు అమ్మే షాపుల యజమానులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.దుకాణాలలో మిగిలిన వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ సూచించిన విధంగా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం కోసం దుకాణదారులు పరిసరాలను పరిశుభ్రంగా పాటించడం చాలా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,వార్డు సభ్యులు సాతిరి సత్యం,కొండిగారి శ్రవణ్,లాలగారి మణెమ్మ,అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా: మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 12): ప్రజల సంక్షేమం, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ అన్నారు. జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి, శ్రీ రామ కాలనీ శ్రీ కృష్ణ మందిరం సమీపంలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక ప్రజలు మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణకు తెలియజేశారు. దీంతో ఆయన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్ దృష్టికి తీసుకెళ్లగా, 85 మీటర్ల డ్రైనేజ్ పైప్ లైన్ మంజూరు చేయించారు. బుధవారం ఆ పనులను మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ ప్రారంభించారు. డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభం కావడంతో అక్కడి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మాజీ కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ. ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు వార్డ్, కాలనీ అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. గత ఐదేళ్ల క్రితం శ్రీరామ కాలనీలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తాను కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కాలనీ ప్రధాన రహదారిలో, వీధులలో డ్రైనేజీ, రోడ్లు వేయించామన్నారు. ప్రస్తుతం శ్రీరామ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడి, అందమైన రోడ్లతో కాలనీ అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్, నర్సింగ్, సంజయ్, మస్న రవికుమార్, కట్కం శ్రీహరి, వచ్చా రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఎమ్మెల్యేకు ఆహ్వానం



చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి12)ః చేవెళ్ల మండలం లోని గొల్ల గూడ గ్రామంలో ఈనెల 22 నుంచి జరిగే సాందీప అచల రుషి పరిపూర్ణ గురుమందిర 52వ వార్షిక పూజా కార్యక్రమాలకు హాజరు కావాలని వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం గురువారం చించల్‌పేట గ్రామంలోని స్వగృహంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈకార్యక్రమంలో గొల్లగూడ సర్పంచ్ చెవుల నిర్మలనర్సింలు, నిర్వాహకులు నాగుల శంకరగురుప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

## - ఆలూర్ పశువైద్యాధికారి డా.రాఘవేందర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్ న్యూస్ (మార్చి12)ః పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని ఆలూర్ పశు వైద్యాధికారి డా. రాఘ వేందర్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రామన్నగూడ వార్డులో, మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పశువుల సంరక్షణ పెంపకదారులు గాలికుంటు నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని సూచించారు. పశువులకు గాలికుంటూ వ్యాధి ప్రమాదకరమైనదని, వ్యాధి సోకితే పశువుల నోటిలో, కాళ్లలో పుండ్లు ఏర్పడి మేత మేయలేక ఇబ్బంది పడుతాయన్నారు. పాడిపశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. ఈకార్యక్రమంలో పశుసిబ్బంది వెంకటయ్య, సీహెచ్. శ్రీధర్‌రెడ్డి, దేవేందర్ తదితరులు ఉన్నారు.

# దర్గా అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి


## మంత్రికి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 12):షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండల పరిధి లోగల జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధికి మరిన్ని నిధులు అదనంగా మంజూరు చేయాలని మైనారిటీ సంక్షేమం, ప్రజా సంస్థల శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను కలసి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ వినతి పత్రం అందించారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో ప్రత్యేకంగా కలుసుకుని జహంగీర్ దర్గా అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా దర్గా పరిసరాల్లో ఇప్పటికే దాదాపు 12 కోట్ల హెచ్.ఎం.డి.ఏ నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ మరో 8 కోట్ల రూపాయలు నిధులు అదనంగా మంజూరు చేస్తే మరింత సౌలబ్యంగా ఉంటుంద ని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా దర్గా అభివృద్ధికి తమ వంతు సహకారం పెద్ద ఎత్తున అందించాలని ఎమ్మెల్యే మంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి అజారుద్దీన్ ఇటీవల దర్గాను సందర్శించడం జరిగిందన్నారు. దర్గా అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చర్యలు చేపట్టి అభివృద్ధి చేసేందుకు ముందుకు వస్తామన్నారు. సానుకూలంగా స్పందించడంతో ఎమ్మెల్యే శంకర్ మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చుతున్న ఎల్లంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రజిత (లావణ్య) దేవేందర్ రెడ్డి

**యువతి వివాహ కానుకగా రూ.25 వేలు అందజేత**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 12):** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు బండ మాదారం గ్రామానికి చెందిన మేకల రజిత దేవేందర్ రెడ్డి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి ఎల్లంపేట మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాసేవలో ముందుండి పనిచేస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా బండ మాదారం గ్రామ ప్రజలకు ఇచ్చిన ముఖ్యమైన హామీలలో భాగంగా గ్రామంలో జరిగే ప్రతి మహిళ పెళ్లికి రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తానని ఆమె ప్రకటించారు. ఆ హామీ ప్రకారం బండ మాదారం గ్రామానికి చెందిన జగ్గుల సత్యనారాయణ -- రజిని దంపతుల కుమార్తె జక్కుల వైష్ణవి వివాహానికి రూ.25,000 నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల రజిత దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు వారికి అందుబాటులో ఉంటూ సేవ చేయడం తమ లక్ష్యమని చెప్పారు. ప్రజల అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తూ వారి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని మేకల రజిత దేవేందర్ రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. గ్రామ అభివృద్ధికి మరియు ప్రజల సంక్షేమానికి ఆమె తీసుకుంటున్న చర్యలను స్థానికులు ప్రశంసించారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వినోద్ కుమార్**



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 12):** కుల్కచర్ల మండల పరిధిలోని తుపాకుల తండాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వినోద్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత మరియు మెనూ ప్రకారం వంట జరుగుతుందా అనే విషయాలను స్వయంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి, వంట సిబ్బందితో మాట్లాడి విద్యార్థులకు శుభ్రంగా, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నవనీత, పంచాయతీ కార్యదర్శి దేవ్ సింగ్, అంగన్వాడీ టీచర్ మంగ్లీ, గ్రామ యువ నాయకుడు చందర్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 12):** కొడంగల్ మండలంలోని పోచమ్మ తండాలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ గురువారం తండా సర్పంచ్ మూడవత్ సునితా రాజునాయక్, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తండాలు, గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకువెళ్తున్నాయన్నారు. తండాలు, గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్లు మంజూర్ చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రవికిరణ్‌రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్‌నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్, వార్డు సభ్యులు గోపాల్, మంగ్లీబాయి, లోకేశ్, బద్దిబాయి, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ గోపాల్‌నాయక్, మాజీ వార్డు సభ్యుడు హన్మ్యానాయక్, తండావాసులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక విజయానికి ప్రజాప్రతినిధులు కీలకం

**కలెక్టర్ మను చౌదరి** **అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి**

**నూతన మున్సిపల్ చైర్‌పర్సన్స్, కౌన్సిలర్లకు జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం**



నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఆవాహన కల్పిస్తున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 12):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా అధికారుల సమన్వయంతో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్స్, వార్డు సభ్యులు కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచించారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్స్, కౌన్సిలర్లు మరియు అధికారులకు నిర్వహించిన జిల్లా స్థాయి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**99 రోజుల కార్యాచరణపై అవగాహన:**

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ చంద్రవతి, ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ ఛైర్మన్ నిర్సింహయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ కమిషన్ సభ్యులు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,.. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 6 నుండి ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జూన్ 12 వరకు కొనసాగుతుందని తెలిపారు. 99 రోజులపాటు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో ఐదు స్థాయిల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ మొత్తం పది ముఖ్య అంశాలపై చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

**ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయం అవసరం:**

ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హుల ఎంపిక, అర్హతల పరిశీలన వంటి అంశాలపై అధికారులు ప్రజలకు స్పష్టంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**పలు శాఖల ప్రెజెంటేషన్లు:**

అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా మరియు యువత సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్, రవాణా, ట్రాఫిక్, ఆర్టీసీ శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడవుల్లో వ్యర్థ పదార్థాలను వేయకుండా అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అటవీ శాఖ అధికారులు తెలిపారు. మొక్కలను విరివిగా నాటి ప్రకృతిని పరిరక్షించాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రూపొందించిన పాటలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్స్, వార్డు సభ్యులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.




కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు,చైర్ పర్సన్‌లు



కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, తదితరులు



## పదిలో ఉత్తమఫలితాలు సాధించాలి

**ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ**

**డిసిసి ఉపాధ్యక్షులు, మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ పెంటన్న**



**పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 12):** ఈనెల 14 నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని డిసిసి ప్రధాన కార్యదర్శి మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ పెంటన్న పేర్కొన్నారు.మండల పరిధిలోని 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.సమయానికి పరీక్ష కేంద్రానికి హాజరు కావాలన్నారు.తమ వెంట హాల్ టికెట్ పెన్నులు మర్చిపోకుండా తప్పనిసరిగా తీసుకుపోవాలని గుర్తు చేశారు.విద్యార్థులు ఒత్తిడికి, లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని అన్నారు.పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మేము సైతం ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన పది విద్యార్థులకు నగదు బహుమతులు ఇస్తాం

**మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొగిలిగిద్ద దాసు**



**చౌడాపూర్, మేజర్ న్యూస్ ( మార్చి 12):** చౌడాపూర్ మండల కేంద్రంలోని పి ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొగిలిగిద్ద దాసు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ. 5 వేలు ద్వితీయ బహుమతిగా రూ.25 వందలు రూపాయలుగా ఇస్తానని ప్రకటిస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.అదేవిధంగా చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్,కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో బిఆర్ఎస్ నాయకుడు కటారి జంగయ్య తన పుట్టినరోజు సందర్భంగా తను కూడా పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు,పెన్సిళ్లు పంపిణీ చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో మందిపాల్ గ్రామ సర్పంచ్ నాగరాజు యాదవ్, మండల ఎంఈఓ రామచంద్రయ్య,ఉప సర్పంచ్ రాజు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు శివకుమార్, చాకలి యాదయ్య, లక్ష్మయ్య, ప్రభు, రామచంద్రయ్య, చంద్రకాంత్, కర్ణాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

## కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 12): తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేక కార్యాచరణ ప్రకటించి అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 14న శనివారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వినర్ పినపాక ప్రభాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ఉద్యమ కారులు, ఉద్యమ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో వీరోచిత పోరాటం, అమరుల త్యాగ ఫలితంగా సాదించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో నేటికి ఉద్యమ కారులకు సరైన గౌరవం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుపై సరైన ప్రణాళిక లేదన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుకై కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ కరుణాకర్ దేశాయ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ సమాఖ్యలో విద్యావంతులు, న్యాయ నిపుణులు, సీనియర్ జర్నలిస్టులు, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు భాగస్వామ్యంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమ కారుల సంక్షేమంపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యమ కారులు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పేదలకే ప్రభుత్వ పథకాలు : సర్పంచ్ దేవేందర్ నాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (మార్చి12) : కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకే పథకాలు అందిస్తుందని సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్,వార్డు సభ్యులు ఎం రవి, ఎం మోహన్,ధర్మ,శ్రీనివాస్,గోపి, భాస్కర్,పంచాయితి కార్యదర్శి నవీన్ యాదవ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్య సాహసానికి, త్యాగానికి ప్రతిరూపం శంభాజీ మహారాజ్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 12): చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు, మరాఠా సామ్రాజ్య రెండవ పాలకుడు శంభాజీ మహారాజ్ ధైర్య సాహసానికి, త్యాగానికి ప్రతిరూపమని శ్రీరామ కాలనీ శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. జల్ పల్లి సర్కిల్ పరిధి శ్రీరామ కాలనీలో బుధవారం శంభాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలను శివ సేన యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శంభాజీ మహారాజ్ త్యాగాలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ. ధర్మరక్షణ కోసం ఔరంగాజేబ్ కు లొంగకుండా 40 రోజులు ధైర్యంతో హింసను భరించి, ప్రాణ త్యాగం చేసి, ధర్మవీర్ గా శంభాజీ మహారాజ్ పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ యువకులు పాల్గొన్నారు.

## దేవస్థానం లీజు బహిరంగ వేలం వాయిదా



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి12): చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన ఖాళీ స్థలం అద్దె లీజు బహిరంగ వేలం పాటను వాయిదా వేశారు. గురువారం జరగాల్సిన వేలం పాటను చేవెళ్ల ప్రజలు వాయిదా వేయించారు. దేవస్థానానికి సంబంధించిన సర్వే నెం.20లో 1ఎకర 02గుంటల ఖాళీ స్థలంకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఈవో నరేందర్ ప్రకటించారు. స్థలానికి బౌండరీలు, ప్రహారీగోడ ఏర్పాటు చేయకుండా వేలం పాట ఎలా వేస్తారని అడ్డుకున్నారు. దేవస్థానానికి సంబంధించిన 1ఎకర 2గుంటల స్థలానికి మరోసారి సర్వే చేయించి బౌండరీలు, హద్దుబందులు వేసిన తర్వాతనే వేలం పాట నిర్వహించాలని ఊరి పెద్దల సమక్షంలో తీర్మాణం చేశారు.

## హర్షగూడ యూత్ అధ్యక్షుడిని సన్మానించిన రవినాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (మార్చి12) : హర్షగూడ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా ఏన్నికైన వర్త్య కుమార్‌ను, యూత్ సభ్యులను గురువార తుక్కుగూడ వార్డులో మాజీ కౌన్సిలర్ బాదవత్ రవి నాయక్ సన్మానించారు.

## కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలి : నిరుడు శేఖర్ ముదిరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 12) కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని ప్రజలకు కలుషిత నీరు సరఫరా కాకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని గురు వారం హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ డివిజనల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసిన కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నేడు శేఖర్ ముదిరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కలుషితనీరు సరఫరా కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరివేక్షించాలని సూచించారు. కలుషిత నీటి వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. దీనిపై జలమండలి అధికారులు స్పందించి వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 12): పశు సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల శిభిరాలు కొనసాగుతున్నాయి. గురువారం మండలంలోని కందుకూరు,రాచులూరు,సరస్వతిగూడ, ముచ్చర్ల,నేదునూరు,చిప్పలపల్లి, మీర్‌ఖాన్‌పేట్ గ్రామాలలో ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ కార్యక్రమాలు కందుకూరు, రాచులూరు,లేమూర్ పశువైద్య అధికారుల ఆధ్వర్యంలో చేపట్టారు. 650 ఆవులకు,503 గేదలకు టీకాలు వేసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్, తేరేటి రవి,పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి : దాత ఊరడి రాంప్రసాద్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి12): విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని దాత ఊరడి రాంప్రసాద్ అన్నారు. ఈనెల 14వ తేది నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షల సందర్భంగా మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు గురువారం ప్యాడ్లు,పెన్నులు, స్టేషనరీ సామాగ్రి అందజేశారు. ఈసందర్భంగా 10వ తరగతి పరీక్షలో ప్రతిభ కనబర్చి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలకు భయాన్ని వీడాలని, ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. దాత అందించిన స్టేషనరీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు మహ్మద్ ఇలియాస్ సూచించారు. ఈకార్యక్రమంలో ఉపా. ధ్యాయులు ఎండీ అక్బర్, క్రిష్ణ, ప్రకాష్‌రెడ్డి, రాఘువేందర్ తదితరులు ఉన్నారు.

## నోటీసులు ఇవ్వకుండా సర్వేనా ..!

▶▶ పాత్రధారులు., సూత్రధారులు ఎవరెవరు..?

▶▶ లబోదిబోమంటున్న స్వాతి వేణుగోపాల్‌నగర్ వెంచర్ బాధితులు



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 12): నందిగామ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 1584, 1585, 1667 నెంబర్లలో 2006 సంవత్సరంలో ప్లాట్లు కొన్న కబ్జాకు గురి అయ్యాయని, మాకు న్యాయం చేయాలని గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు, రెవెన్యూ ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేదని స్వాతి వేణుగోపాల్‌నగర్ లేఅవుట్ వెంచర్ బాధితులు లబోదిబోమంటున్నారు. మా ప్లాట్లలో మేం కబ్జాలో ఉన్న ప్రహరీ గోడలు నిర్మించుకోవడానికి కొందరు అడ్డుతగులుతున్నారని గతంలో జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీవోకు, మండల రెవెన్యూ అధికారికి విన్నవించిన గురువారం మాకుగాని, చుట్టుపక్కల ప్లాట్ల వారికి, భూములు ఉన్నవారికి ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, దౌర్జన్యంతో సర్వేయర్‌కు ఇష్టం లేకున్నా సర్వే చేస్తున్నట్లు వారు మండిపడ్డారు. ఉన్నోళ్లకు ఒక న్యాయం.. లేనోళ్లకు ఒక న్యాయమా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై తహసిల్దార్ సైదులను వివరణ కోరగా సర్వే చేస్తున్నది వాస్తవమని, అది పోలీసుల ద్వారా పెట్టుకున్నదని తెలిసింది, సర్వే ఇంకా పూర్తి కాలేదని ఆయన వివరణ ఇచ్చారు. ఇదిలా ఉంటే స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండలతోటే తతంగం నడుస్తుందని ప్లాట్ల బాధితులు విచారం వెలుబుచ్చారు.

## కిస్మత్పూర్ డివిజన్ లో మంచినీటి సమస్యను పరిష్కరించాలి : నిరుడు పవన్ సాయి



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 12) కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ నివాసాలలో మంచినీటి సమస్య పరిష్కరించాలని గురువారం హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఖాజా జోహార్ అలీ కి వినతి పత్రాలు అందజేసిన బిజెపి సీనియర్ నాయకులు నిరుడు పవన్ సాయి. ఈ సందర్భంగా పవన్ సాయి మాట్లాడుతూ.. కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని పేదలు నివసించే డబుల్ బెడ్ రూమ్ నివాసాలలో తీవ్ర మంచినీటి ఎద్దడి ఉందని అన్నారు. ఆ ప్రాంతంలో నీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు చూడాలని వినతిపత్రం అందజేశామని వెల్లడించారు. జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని శుభ్రం చేసే చేతులకు రక్షణ ఎక్కడ..?

- సేఫ్టీ మెటీరియల్ లేక పారిశుద్ధ్య కార్మికుల ప్రాణాలకు ముప్పు



సేఫ్టీ గ్లౌస్‌లు లేకుండా మురుగును వెలికి తీస్తున్న పారిశుద్ధ్య సిబంది

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 12):** తెల్లవారగానే వీధుల్లోని చెత్తను శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ సమాజానికి సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి ఎల్లంపేట మున్సిపాలిటీలో దయనీయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాజాన్ని శుభ్రంగా ఉంచుతున్న తమ పరిస్థితి మాత్రం అధ్వానంగా ఉందని కార్మికులు వాపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని తెలుస్తోంది. ప్రతి నెల ఇవ్వాల్సిన శానిటేషన్ మెటీరియల్ కూడా సరైన విధంగా అందడం లేదని కార్మికులు చెబుతున్నారు. ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీస అవసరాలైన హ్యాండ్ గ్లౌజులు, మాస్కులు, సేఫ్టీ షూలు, శానిటైజర్లు, సబ్బులు, రేడియం డ్రెస్సులు వంటి రక్షణ సామగ్రి ఇవ్వకుండా పని చేయించడం వారి ప్రాణాలతో చెలగాటమాడడమేనని ప్రజలు విమర్శిస్తున్నారు. అన్ని వార్డుల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుండగా, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అందుబాటులో లేకపోవడం, తగిన రక్షణ చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పేదోడి సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం

- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ నర్సిములు యాదవ్



ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 12):** పేదలకు సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలోనే సాకారం అవుతుందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. 8వ వార్డు (ఉద్దెమర్రి)కు చెందిన జమాల్పూర్ మమత, 18వ వార్డు (కొల్తూర్)కు చెందిన వెంకగల్ల కృష్ణ, 20వ వార్డు (కేశవరం)కు చెందిన ఏలూరు లక్ష్మి ఇళ్ల గృహప్రవేశ పూజల్లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,.. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం గొప్ప వరమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా ఇల్లులేని ఎన్నో కుటుంబాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ కటికల శ్రీవాణి వైద్యనాథ్, 8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లతా వెంకటేష్, 9వ వార్డు కౌన్సిలర్ పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ రాజిగల్ల లతా భూపాల్, 20వ వార్డు కౌన్సిలర్ బొమ్మలపల్లి మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నేమూరి విష్ణు గౌడ్, గుర్రం బస్వా రెడ్డి, రత్నాల మహేష్, తుంకి వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో టెంకాయలు లడ్డు ప్రసాదము పులిహోర వేలం



**యాలాల మేజర్ న్యూస్ (మార్చి 21):** మండలంలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల(జాతర) సందర్భంగా టెంకాయలు లడ్డు ప్రసాదం (పులిహోర) వేలం తేదీ సోమవారం 16-03-2026 నాడు ఉదయం 11:30 గంటలకు నిర్వస్తున్నట్లు ఆలయ మేంజర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఈ నెల ఏప్రిల్ 27 శ్రీరామనవమి జాతరకు టెంకాయలు ప్రసాదం పులిహోర వేలం అమ్ముకొనుటకు ముందుగానే డిపాజిట్ రూ 15,వేలు ప్రసాదం పులిహోర అమ్ముకొనుటకు ముందుగానే డిపాజిట్ రూ.15,వేలు వేలం పాట దక్కించుకున్న వారు 75% డిపాజిట్ వెంటనే చెల్లించాలి అగ్రిమెంట్ పేపరు బ్లాక్ చెక్కు ఇవ్వగలరు మిగతా వివరాలు దేవస్థానం వారిని సంప్రదించగలరు ఫ్యామిలీ ఫౌండర్ సభ్యుల ఆలయ ఈవో రాజేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నారు.

## ఉపాధి హామీలో అవినీతి, అక్రమాలు

- ప్రజా వేదికలో రూ. 1, 22, 369 రికవరీకి ఆదేశాలు




**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 12):** ఉపాధిహామీ పథకంలో కొడంగల్ మండలంలో అవినీతి, అక్రమాలు బట్టబయలయ్యాయి. 2024-2025 సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పనులపై ఈ నెల 2 నుంచి 11వ తేది వరకు 26 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులపై సోషల్ ఆడిట్, గ్రామ సభలు నిర్వహించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఉపాధిహామీ ప్రజా వేదికలో ఏపీడీ సరళ, విజిలెన్స్ అధికారిణి భార్గవి, అంబుడ్స్‌మెన్ రాములు, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామాల్లో నిర్వహించిన పనుల్లో అవకతవకలపై బహిరంగ చర్చా వేదికలో చదివి వినిపించారు. కొడంగల్ మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో పని ప్రదేశంలో కూలీల మస్టర్‌లపై సంబంధిత అధికారులు రోల్ కాల్ చేయకపోవడం, కొలతల్లో తేడాలు, మస్టర్‌లలో కూలీల సంతకాలు, హాజరు లేకుండా వేతనాలు చెల్లింపు, మస్టర్‌ల హాజరు గణన లెక్కింపులో తప్పిదాలు, పని ప్రదేశం తేడాలు లాంటి తప్పిదాలపై గ్రామాల్లో వివిధ స్థాయి ఉద్యోగులపై రూ.20 వేలు జరిమానాతో పాటు రూ.1లక్ష 22వేల 369 రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో జైపాల్‌రెడ్డి, సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పీ కొమురయ్య, ఏపీవో రాములు, ఈసీ సతీశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురు సర్పంచులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు మాన్సింగ్



**ధారూర్ మేజర్ న్యూస్ (మార్చి 12):** కాంగ్రెస్ పార్టీలో చేరిన ముగ్గురు సర్పంచులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్సింగ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరిదాస్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, అల్లాపూర్ సర్పంచ్ విజయలక్ష్మి,లక్ష్మీ నగర్ తండా సర్పంచ్ పూజ,వార్డు మెంబర్లతో కలిసి పార్టీలో చేరారు. వారికి మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించాడు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచులు గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అండదండలు, సహకారం ఎంతో అవసరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యుడు పట్లోళ్ల రాములు సీనియర్ నాయకులు,మధు యాదవ్, రామ్ రెడ్డి,హనుమంత్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకు జాతీయ అవార్డు

- ప్రజాసేవే తమ లక్ష్యం
- జాతీయ సేవా అవార్డు గ్రహీత అంజిరెడ్డి



**పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 12):** సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా బహుజన సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో జాతీయ పురస్కారం రావడం చాలా సంతోషంగా ఉందని అవార్డు గ్రహీత బహుజన నాయకులు లక్ష్మన్న గారి అంజిరెడ్డి గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం పరిధిలోని రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన అంజిరెడ్డికి ఉత్తమ అవార్డు రావడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 15న తిరుపతిలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ కాన్ఫరెన్స్ వేదికలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు తెలిపారు. ఈ అవార్డుతో తలపై మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. మునుముందు మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణు జాతీయ అవార్డుల కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలవాలి

- అబ్బవతిని నర్సింహా సాయమ్మ అంత్యక్రియలకు రూ. 20 వేల ఆర్థిక సాయం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 12):** కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అబ్బవతిని నర్సింహా అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధి పోచారం డివిజన్ నారపల్లికి చెందిన మోటుపల్లి సాయమ్మ మరణించగా, గురువారం ఆమె అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అబ్బవతిని నర్సింహా మాట్లాడుతూ...పార్టీలు, పదవులతో సంబంధం లేకుండా ప్రజలు ఎలాంటి అవసరాల్లో ఉన్నా తాను అండగా నిలుస్తానని తెలిపారు. కష్టసమయంలో బాధిత కుటుంబాలకు సహాయం చేయడం మానవత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటుపల్లి ప్రదీప్, మోటుపల్లి మధు, మోటుపల్లి వెంకటేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టంతో చదివితేనే విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

- పౌన్నాల్ జెడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 12):** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు (పౌన్నాల్) కౌన్సిలర్ మ్యాడబోయిన మౌనిక శివ వీర ప్రసాద్ తెలిపారు. గురువారం పౌన్నాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే ప్యాడ్లు, జ్యామెట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిల్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కోలాసు రాజు, పాఠశాల చైర్మన్ అజయ్ లక్ష్మి, నాయకులు సతీష్ రెడ్డి, పిట్టల రమేష్, శివశంకర్, తలారి కృష్ణ, మ్యాడబోయిన పాపయ్య, బాలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్యసభ ఎంపీ వేంనరేందర్ రెడ్డికి అభినందనలు

▶▶ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగుల సమస్యలపై వినతి ▶▶ సానుకూలంగా స్పందించిన ఎంపీ

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : తెలంగాణ రాష్ట్రం నుండి నూతనంగా రాజ్యసభ సభ సభ్యులుగా ఎంపికైన సీఎం మాజీ సలహాదారువేంరెడ్డి నరేందర్ రెడ్డిని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జాక్ ప్రతినిధులు గురువారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గౌరవ ఎంపీ (రాజ్యసభ)తో చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. జేఏసీ ప్రతినిధుల వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ ప్రభుత్వ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్స్ వెంకట్ రెడ్డి, శకుంతల, గీత, టీజీటీఏ అధ్యక్షులు రాములు, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ, టీజీఆర్ఎస్ఏ జనరల్ సెక్రటరీ బిక్షం, టీజీటీఏ అసోసియేట్ ప్రెసిడెంట్ చల్ల శ్రీనివాస్, సీపీఎస్ అధ్యక్షుడు దర్శన్ గౌడ్, తెలంగాణ రెవెన్యూ టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. రఘు, జీపీవో సంఘం అధ్యక్షులు కే సుభన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

▶▶ మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది

▶▶ ప్రతి మహిళా తన హక్కులపై, తమ రక్షణ కోసం ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి : జిల్లా ఎస్పి స్నేహా మెహ్రా





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 12)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ మెడికల్ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా, వికారాబాద్ మునిసిపల్ చైర్మెన్ గడ్డం అనన్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ... మహిళలు తమపై తాము నమ్మకాన్ని పెంచుకుని, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉన్నప్పుడే శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ప్రతి మహిళా తన హక్కులపై, తమ రక్షణ కోసం ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని, ముఖ్యంగా ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు మరియు వేధింపుల నివారణకు 'షీ టీమ్స్' నిరంతరం నిఘా ఉంచుతాయని స్పష్టం చేశారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా తక్షణమే డైల్ 100 లేదా షీ టీమ్ నంబర్లకు సమాచారం అందించాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు.అనంతరం ఎస్పీ గారు విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలు, పిల్లలు మరియు వృద్ధులపై జరిగే ఎలాంటి వేధింపులనైనా సహించబోమని, అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి వస్తే బాధ్యతాయుతంగా స్పందిస్తామని విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం అనన్య, జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా విద్యాశాఖాధికారి రేణుకా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణలత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, మహిళా పిఎస్ ఇన్‌స్పెక్టర్ సరోజ, మహావీర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బాస్కర్ రాజు , షీ టీమ్ సిబ్బంది, వైద్య విద్యార్థినులు, జిల్లా పోలీస్ శాఖ లోని ఉమెన్ అధికారులు మరియు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపుపై ఎస్ఓటి అధికారుల దాడులు


మూడు టిప్పర్ వాహనాలు – ఒక జెసిబి సీజ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 12):అర్ధరాత్రి సమయంలో ఓ వెంచర్లో అడిగేవారు ఉండరని కొందరు ఘనులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ పబ్బం గడుపుకుంటున్నారు. దాదాపు వెంచర్ లో ఉన్న ప్లాట్లను ధ్వంసం చేసి దాదాపు పది ఎకరాల వరకు పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు కొంతకాలంగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలియడంతో ఎస్ఓటి పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి నిందితులను పట్టుకున్నారు. ఫరుక్ నగర్ మండలం విఠ్యాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్యామలబండ తండా సమీపంలో ఉన్న అగ్రిగోల్డ్ వెంచర్ లో గత కొంతకాలంగా అక్రమ మట్టి తరలింపు కార్యక్రమం రహస్యంగా కొనసాగుతోంది. అగ్రిగోల్డ్ వెంచర్ వివాదాస్పదంగా ఉండడంతో ఇందులో ఉన్న ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై కోర్టులో కేసులు గొడవలు నడుస్తున్న నేపథ్యంలో ఎవరు పట్టించుకోవడం లేదు. ఇదే అదునుగా భావించిన వారు ఈ ప్రాంతంలో మట్టి తవ్వకాలు జరిపితే ఎవరికి తెలియదన్న ధైర్యంతో రాత్రింబవళ్లు కొంతకాలంగా మట్టి వ్యాపారాన్ని ప్రభుత్వం కంట పడకుండా తరలిస్తున్నారు. విషయం బయటికి పొక్కడంతో సమాచారం సేకరించిన ఎస్వోటి పోలీసులు రాత్రి అక్రమ మట్టి తవ్వుతున్న విషయం తెలుసుకొని దాడులు జరిపి మూడు టిప్పర్ లారీలతో పాటుగా ఒక జెసిబి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు.

# ఎల్లంపేట వైస్ చైర్మన్ ఉదారత్వం

ఆడబిడ్డ వివాహానికి రూ.25 వేల ఆర్థిక సాయం



మేడ్చల్ మేజర్ న్యూస్ (మార్చి 12)ః ఎల్లంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి తన ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారు. 19వ వార్డు బండ మాదారం పరిధిలో గ్రామంలోని ఆడబిడ్డల వివాహాలకు రూ.25 వేల నగదు సహాయం అందిస్తానని ఇచ్చిన మాట ప్రకారం సహాయం అందజేశారు.

గ్రామానికి చెందిన జక్కుల రజిని సత్యనారాయణ ముదిరాజ్ దంపతుల కుమార్తె వివాహ నిమిత్తం రూ.25 వేల నగదును వారికి అందజేసి తన పెద్ద మనసును చాటుకున్నారు. వైస్ చైర్మన్ చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలోని పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులు తెలిపారు. ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన మేకల రజిత దేవేందర్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

# జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

చీఫ్ సెక్రటరీకి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వినతి




రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆరోగ్య హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యుజేఎఫ్), హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యుజే) ప్రతినిధులు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కె. రామక్రిష్ణరావును. కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరోగ్య భద్రత కల్పించే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు. జర్నలిస్టులు సమాజానికి సేవలందిస్తున్న నేపథ్యంలో వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రతినిధులు వివరించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యుజేఎఫ్ యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు బి. రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శులు బి. జగదీశ్వర్, గంద్ర నవీన్, బి. దామోదర్ పాల్గొన్నారు. అలాగే హెచ్‌యుజే అధ్యక్షుడు బి. అరుణ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు క్రాంతి తదితరులు హాజరయ్యారు.

# ట్రస్టు కార్యక్రమాలకు అధికారుల నుండి స్పందన కరువు



మణికొండ , మేజర్ న్యూస్ (మార్చి 12)ః సమాజం కోసం పనిచేసే వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఎన్నో శుభ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత సంకల్పం చేపట్టడం జరిగిందని జనవరి 16న మున్సిపల్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నను పరిమిషన్ రాలేదని, అలాగే ప్రతి సంవత్సరం ట్రస్టు ఆద్వర్యంలో 9 చోట్ల ఉచిత మంచి నీరు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామని దానికి దరఖాస్తు ఇచ్చినాకూడా స్పందన కరువైందని చలివేంద్రాలను ఏర్పాటుచేసుకొలేక పోమాయని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ విషయమై గురువారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు విషయాలను వివరిస్తూ ట్రస్టు ద్వారా వినతి పత్రం అందజేశారు. కనీసం రాబోయే ఏప్రిల్ 2వ తేదికి అనుమతి ఇవ్వాలని కొరారు.

# నైపుణ్యంతోనే కెరీర్‌కు బలమైన పునాది

- లైఫ్ సైన్సెస్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ తొలి కాన్వోకేషన్
- లైఫ్ సైన్సెస్ శిక్షణను వినియోగించుకోండి : డాక్టర్ యోగానందం





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 12):** బయోలాజికల్ ఈ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి నైపుణ్య శిక్షణ కేంద్రం లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ తొలి కాన్వోకేషన్ కార్యక్రమం గురువారం బొల్లారంలో ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర, తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ యోగానందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన 169 మంది విద్యార్థులకు ఉత్తీర్ణత ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సంస్థలో శిక్షణ పొందిన పలువురు అభ్యర్థులు ఇప్పటికే పలు ఔషధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో ప్రొడక్షన్ మెషీన్ ఆపరేటర్ స్టెరైల్ ఫార్ములేషన్స్, మైక్రోబయాలజిస్ట్ క్వాలిటీ కంట్రోల్ కోర్సుల్లో వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు. ఒక బ్యాచ్‌లో మొత్తం 178 మంది శిక్షణ పొందగా, అందులో 169 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. వీరిలో 158 మంది ఇప్పటికే వివిధ కంపెనీల్లో ప్లేస్‌మెంట్లు పొందారు. మరో 30 మంది శిక్షణ కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ యోగానందం మాట్లాడుతూ.. డి ఫార్మసీ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, లైఫ్ సైన్సెస్ చదివిన విద్యార్థులు, అలాగే ఐటీఐ, డిప్లొమా, మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్ ఇంజనీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అందిస్తున్న నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న తెలంగాణ సెంటర్ హెడ్‌ను అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బయోలాజికల్ ఈ లిమిటెడ్ సిఎస్ఆర్ హెడ్ ఎ. కృష్ణ చైతన్య, డిప్యూటీ జనరల్ మేనేజర్ (అడ్మిన్) వజ్రేశ్ తివారి, లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ అనుష్ లీ సక్సేనా, సౌత్ క్లస్టర్ హెడ్ అమరేంద్ర బాబు, తెలంగాణ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు కూడా కార్యక్రమంలో హాజరయ్యారు. ఉపాధి శిక్షణలో ఆసక్తి గల విద్యార్థులు 9493393797, 9492099091 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## నిరుపేదల సేవలో ముందున్న స్వచ్ఛంద సంస్థలు



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 12):** నిరుపేదలకు సహాయం చేయడం సమాజంలో గొప్ప సేవగా నిలుస్తుందని తూముకుంట మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్ అన్నారు. గురువారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని శామీర్‌పేట డివిజన్ తూముకుంటలో అక్సా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది పేదలకు బట్టలు, రేషన్ కిట్లు పంపిణీ చేశారు. అలాగే జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు కూడా బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా ఎద్దు నాగేష్ యాదవ్ మాట్లాడుతూ... నిరుపేదలైన వారికి చేయూతనివ్వడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన అక్సా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాజు యాదవ్, కృష్ణ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, మోటివేషనల్ స్పీకర్ అబ్దుల్ రహమాన్, దావుద్దీన్ మజీద్ అధ్యక్షుడు బాబా, కమిటీ సభ్యులు మహమ్మద్ ముదస్సర్, మహమ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# పాత అప్పులు కడుతూనే సంక్షేమం అందిస్తున్నాం

- తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**ధారూర్ మేజర్ న్యూస్ (మార్చి 12):** గత ప్రభుత్వం చేసిన లక్షల కోట్ల అప్పులకు మిత్తి కట్టడానికే నిధులు సరిపోతున్నాయని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను ఆపకుండా పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆరు నెలల తర్వాత ఆర్థిక ఇబ్బందులు తొలగిన తర్వాత మహిళలకు నెలకు 2500, కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం,నిరుద్యోగ భృతి విద్యార్థులకు స్కూటీలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్నింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పట్లోళ్ల రాములు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మార్చి 12):** భూముల సమస్యలపై రైతులకు శాశ్వత పరిష్కారం చూపడం కోసమే భూభారతి – భూసర్వే జరుగుతోందని తాండూరు ఎమ్మెల్యే బ యన్ని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అందుకు రైతులు, గ్రామస్తులు అందరు అధికారులకు సహకరించాలని కోరారు. పెద్దేముల్ మండలం గిర్మాపూర్ గ్రామంలో గత కొద్ది రోజుల నుండి భూభారతి – భూసర్వే నిర్వహిస్తున్నారు. సర్వే పనులు ఎలా జరుగుతున్నాయనే విషయాన్ని పరిశీలించేందుకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. అక్కడి రైతులతో, సర్వే చేస్తున్న సర్వేయర్లతో మాట్లాడారు. సర్వే పనులు ఎలా జరుగుతున్నాయి, సర్వే చేసేందుకు ఏమైనా ఆటంకాలు ఎదురవుతున్నాయా అని సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే చేయడం వల్ల మీకు లాభమనిపిస్తోందా! లేక ఇది టైంపాస్ పనిలా అనిపిస్తోందా అని రైతులను అడిగారు. ఇంకా ఎలా చేస్తే బాగుంటుందని వారిని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే తమకు టైంపాస్ పనిలాగే అనిపిస్తోందని రైతులు పేర్కొన్నారు. తాము కబ్జాలో ఉన్నంతమేర మాత్రమే వారు సర్వే చేస్తున్నారని చెప్పారు. తమ పాసుబుక్కులలో ఎంత విస్తీర్ణం ఉందో అంత సర్వే చేసి చూపిస్తే అది శాశ్వత మవుతుందని రైతులు . చెప్పారు. కొందరు రైతులు వారి సర్వేనంబర్లలో కాకుండా ఇతర సర్వే నంబర్లలో సాగుచేసుకుంటున్నారని, వాటిని సరిచేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే కూడా సాన కూలంగా స్పందించారు. ఈవిషయాలు తెలుసుకునేందుకు తాను పొలాల వద్దకు వచ్చానని అన్నారు. ఈవిషయాన్ని రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకువెలతానని, అసెంబ్లీలో కూడా మాట్లాడతానని రైతులకు చెప్పారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాం కాలంలో భూముల సర్వే జరిగిందని, ఇప్పటి వరకు తిరిగి భూముల సర్వే జరగలేదని చెప్పారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శివరాంనాయక్, ఏఎంసీ చైర్మన్ నర్సింహులు, అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ. రిచర్డ్ సైమన్, లొంక నర్సిములు, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న సమాచార హక్కు చట్టం

- 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి
- నెలలు గడిచినా స్పందన లేదు





**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 12):** ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంచడం, ప్రజల్లో ప్రశ్నించే హక్కును బలపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం ను తీసుకొచ్చింది. అయితే కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు అవసరమైన సమాచారం సమయానికి అందడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని మేడ్చల్ డివిజన్, గుండ్ల పోచంపల్లి డివిజన్, పూడూరు కిష్టాపూర్ డివిజన్‌లలో సమాచార హక్కు చట్టం కింద దాఖలు చేసిన దరఖాస్తులకు సమాధానాలు ఆలస్యమవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. అప్లికేషన్లు ఇచ్చి ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ సమాచారం అందలేదని, పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ పొంతనలేని సమాధానాలు మాత్రమే ఇస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తుదారులకు 30 రోజుల్లోపు సమాచారం అందించాల్సి ఉంటుంది. కానీ అధికారుల నిర్లక్ష్యంతో ఐదు, ఆరు నెలలు గడిచినా సమాచారం ఇవ్వకుండా కార్యాలయాల చుట్టూ తిప్పిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, పూడూరు కిష్టాపూర్ డివిజన్లలో కనీసం పది ఆర్టీఐ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఎన్నిసార్లు సమాచారం కోరినా సంబంధిత అధికారుల్లో ఎలాంటి చలనం కనిపించడం లేదని బాధితులు చెబుతున్నారు.

**సమయానికి సమాచారం ఇస్తేనే పారదర్శక పాలన : రమేష్ గుప్తా:**
ఫోరం ఫర్ ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం?2005ను ప్రవేశపెట్టింద్నారు. ఈ చట్టం ప్రకారం కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ నెలలు గడిచినా సమాచారం అందించడం లేదని తెలిపారు. సమయానికి సమాచారం అందిస్తే పాలన నిష్పక్షపాతంగా, నిజాయితీగా సాగి అవినీతి తగ్గే అవకాశం ఉంటుందని చెప్పారు. అయితే అనేక శాఖల అధికారులు స్పందించకపోవడం, అడిగిన సమాచారానికి వివరణ ఇవ్వకపోవడం ప్రశ్నార్థకంగా మారిందని ఆయన పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణీ



**దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 12):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమలో పదవ తరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితంలో ఒక ముఖ్యమైన పునాదిరాయి లాంటిది .ఇక్కడి వరకు వచ్చినందుకు మీరంతా ఎంతో సంతోషించాలి పదో తరగతి వరకు మీరు నేర్చుకున్న పాఠాలు సంపాదించుకున్న అనుభవాలు ఏర్పరచుకున్న స్నేహాలు మన జీవితాంతం మనతో ఉంటాయన్నారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులను ఉద్దేశించి ప్రోత్సాహకంగా మాట్లాడుతూ తనవంతుగా స్కూల్ టాపర్ వచ్చిన విద్యార్థికి 10,000 పదివేలు రెండవ టాపర్ కు 5000ఐదువేల రూపాయలు త న వంతుగా అందజేస్తాన ని విద్యార్థుల కరతాల ధ్వనుల మధ్య తెలియజేశారు. మీ జీవితానికి లక్ష్యాన్ని ఏర్పరచుకొని గొప్పగా రాణించాలని మన దోమ పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తేవాలని కోరారు. పాఠశాలకు తన వంతుగా ఎలాంటి సహకారం కావాలన్నా అందజేస్తానని నేను ఎన్నికైన మొదటనే కాంపౌండ్ వాల్ కు బాలుర మరుగుదొడ్లకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ ఉపాధ్యాయ బృందంతదితరులు పాలుగొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**దోమ, మేజర్ న్యూస్ (మార్చి 12):** దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన మంగలారపు శ్రీకాంత్ కు పరిగి ఎమ్మెల్యే టీ .రామ్మోహన్ రెడ్డి సహకారంతో రూ. 1,75,000 విలువ గల సీఎంఆర్ ఎఫ్ చెక్కును స్థానిక నాయకులతో బాధితుడికి అందించడం జరిగింది.ఈ కార్య క్రమంలో దాదాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి.శేఖర్,పార్టీ సీనియర్ నాయకులు కె.చందర్, పార్టీ కార్యకర్తలు కె.చెన్నయ్య,ఇలియాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవురుపల్లి సీతారామాంజనేయ దేవాలయ నూతన కార్యవర్గం ఎన్నిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలోని సీతారామాంజనేయదేవాలయ ఆవరణలో గురువారం ఆలయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, బిజెపి బూత్ కమిటి అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌లు తెలిపారు. ఆలయకమిటి పాత అధ్యక్షులు రఘుకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో దేవాలయ కమిటి నూతన చైర్మన్‌గా ఇటికాల జైపాల్ రెడ్డి, వైస్ చైర్మెన్‌లుగా దోనాదుల రాజేశ్వర్, కాన్గుల పర్వతాలు, బన్నె యాదయ్య , కూన శ్రీను, కట్ట మల్లేష్, పోలె లక్ష్మయ్య, సొంటే ప్రశాంత్‌లతో పాటు ప్రధాన కార్యదర్శిగా గౌని చిన్న నర్సింహ్మాగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బన్నె శేఖర్, బాలమోని శ్రీను, నాప బీరయ్య, అప్పిసు రమేష్ , బొడ్డుపల్లి రాములు లు ఎన్నికయ్యారని వారు వివరించారు. అదేవిధంగా కోశాధికారిగా అలువాల వెంకటయ్యగౌడ్, కార్యదర్శులుగా ఇటికాల సురేందర్‌రెడ్డి, చింతపల్లి జంగయ్య, మేడం రామచంద్రయ్య, చింతపల్లి చిన్న జంగయ్య, బాలగోని శ్రీనుతో పాటు కార్యవర్గసభ్యులుగా వంగాల రామ్‌మోహన్, గుడ్ల రవీందర్, లక్ష్మికాంత్‌రెడ్డి వంగా, పోలే చంద్రయ్య ,డీలర్ లక్ష్మయ్య, బాలగోని మహేష్ , నారోజు కృష్ణమాచారి , నారోజు శ్రీనివాసచారి, కలకొండ వెంకటయ్య, కూన యాదయ్య, కామల్ల లక్ష్మయ్య, దోనాదుల శ్రీను, కానుగుల తానయ్య, చింతపల్లి శ్రీను, ఉస్మాన్ , బన్నె శ్రీనివాసులు, పోలె యాదయ్య , బాలగోని యాదయ్య, దూల యాదయ్య, బుద్ధారపు పెద్ద మల్లయ్య, పోలే శివ, ఎడ్ల అంజయ్య ,పోలే కృష్ణయ్య, పోలే శేఖర్, బన్నె కొండల్ , మేడం మహేష్, కూన రాములు ,బన్నే శ్రీశైలం, బన్నె పెద్ద కొమరయ్య , ముండారి వెంకటయ్య కలకొండ రమేష్, దూల్ల శ్రీకాంత్ ,బన్నె శ్రీను, బన్నె శివ ,సొప్పరి శ్రీకాంత్‌ముదిరాజ్, పోలె హరికృష్ణ, బన్నె చింటూ, రచ్చ చంద్రమౌళి , బొడ్డుపల్లి వెంకటేష్ , బొడ్డుపల్లి మహేష్ , బాలమోని శివ, బన్నే కొమరయ్య , బొడ్డుపల్లి బాలస్వామి, కళ్యాణ్‌కార్ వేణులతో పాటు ముఖ్య సలహాదారులుగా వల్లపుదాసు వీరయ్య, గౌని నారాయణగౌడ్, గౌని నర్సింహ్మాగౌడ్ (విలేకరి), జవాజీ కృష్ణయ్య, బాలమోని గుండాలు, బాలమోని కృష్ణయ్యగౌడ్, మేడం ఎల్లయ్య, నాగిళ్ల యాదయ్య, ఇటికాల రామ్‌రెడ్డి , గౌని నర్సింహ్మాగౌడ్, గౌని చంద్రయ్య, బాలమోని కృష్ణయ్య, సొంటే లింగయ్య, దొర్నాల లక్ష్మిపతిలు ఎన్నికైనట్లు మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, బిజెపి బూత్ కమిటి అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆలయకమిటి నూతన చైర్మన్, కార్యవర్గాన్ని గ్రామస్థులు, పాత కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, బిజెపి బూత్ కమిటి అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్‌లు వివ రించారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఆర్కపల్లి సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన ముకురాల నారయ్యాచారి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి గురువారం ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామస్థులతో కలిసి నారయ్యాచారి కుటుంబీకులను పరామర్శించి తక్షణ సహాయంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వార్డుసభ్యులు మురుపోజు లక్ష్మణాచారి వెయ్యి రూపాయల ఆర్థిక సహాయంతో పాటు మండల పరిధిలోని పల్గుతాండకు చెందిన బానావత్ లచ్చిరాంనాయక్ 25 కిలోలు, బానావత్ గోపాల్‌నాయక్ 25 కిలోల బియ్యంను మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోలు రవీందర్, 1వ వార్డుసభ్యులు బండ శ్రీశైలం, 2వ వార్డుసభ్యులు మురుపోజు లక్ష్మణాచారి, 3వ వార్డు సభ్యురాలు మొగిల్ల ప్రేమలత బిక్కు, 9వ వార్డుసభ్యురాలు ఆదిమల్ల సుహాసిని శివ స్థానికులు బానావత్ లచ్చిరాం, బాణావత్ గోపాల్, ముకురాల చంద్రమౌళి, బ్రహ్మాచారి, వెంకటచారి, కృష్ణ, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్కపల్లి గ్రామానికి చెందిన సీత బిక్కయ్య కుమార్తె, అల్లుడు గత నెలరోజుల కిందట ఆటోలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన ఘటనలో తీవ్ర గాయాలకు గురయ్యారు. వారు వైద్యం కొరకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుసుకున్న సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి గురువారం పాలకవర్గసభ్యులు, గ్రామస్థులతో కలిసి బాధిత కుటుంబీకులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోలు రవీందర్, 1వ వార్డుసభ్యులు బండ శ్రీశైలం, 2వ వార్డుసభ్యులు మురుపోజు లక్ష్మణాచారి, 3వ వార్డు సభ్యురాలు మొగిల్ల ప్రేమలత బిక్కు, 9వ వార్డుసభ్యురాలు ఆదిమల్ల సుహాసిని శివ , గ్రామస్థులు పాల్గొన్నారు.

# ధృడసంకల్పంతో ముందుకు సాగే విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకుంటారు

- ఆర్కపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ ఎస్‌ఎస్‌సీ విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీ చేసిన యాచారపు అరవింద్
- స్వచ్ఛందంగా తోడ్పాటునిచ్చిన అరవింద్‌గౌడ్‌ను అభినందించిన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): క్రమశిక్షణ, ధృడసంకల్పంతో ముందుకు సాగే విద్యార్థులు ఉన్నత స్థాయిలకు చేరుకుంటారని ఆర్కపల్లి సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అన్నారు. పదవతరగతి విద్యార్థులంతా పరీక్షలంటే ఆందోళన, భయానికి గురికాకుండ పాఠశాలలో గురువులు బోధించిన అంశాలను ప్రశాంత మనసుతో అవలోకనం చేసుకొని పరీక్షలకు వెళ్ళాలని, తద్వారా చదువుకున్న అంశాలు మర్చిపోకుండ ఉత్తమ ఫలితాల సాధనకు దోహదం చేస్తుందని తెలిపారు. మాడ్గుల మండలం ఆర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2013-14 ఎస్సెస్సీ బ్యాచ్ స్పూర్తితో గ్రామానికి చెందిన యాచారపు అరవింద్‌గౌడ్ తన సొంత నిధులతో పదవతరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్ళు, పెన్సిళ్ళతో కూడిన కంపాస్ బాక్స్ తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి చేతులమీదుగా అరవింద్‌గౌడ్ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆయనను అభినందించిన అనంతరం మాట్లాడుతూపదవతరగతిలో మంచి ఫలితాలు సాధించి విద్యనేర్పిన గురువులకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు పుట్టిపెరిగిన గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోలు రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ స్టాక్‌కు కొరత లేదు..

## జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 12) : జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, స్టాక్ అందుబాటులో ఉందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. ఇరాన్-ఇజ్రాయెల్-యుఎస్ఎ యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన భయాందోళనల పరిస్థితిపై అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రా రెడ్డి సార్ జిల్లాలోని అన్ని ఎల్‌పిజి డీలర్లతో సమావేశం నిర్వహించారు. అవసరమైన వస్తువుల ఎల్‌పిజి స్టాక్‌ను అవసరానికి అనుగుణంగా తగినంతగా ఉంచుకోవాలని అన్ని డీలర్లకు సూచించారు. జిల్లాలో స్టాక్ కొరత లేదని ప్రజలకు సందేశం పంపాలని ఆయన చెప్పారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 12): గ్రామాల సమగ్రాభివృద్ధే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హుల ందరికి అందేలా గ్రామ, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవచూపాలని ఆయన కోరారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బిక్షపతి తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గీత వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు, వైద్యబృందం, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహీంద్రా యూనివర్సిటీ బోల్ట్జమన్ ల్యాబ్స్‌తో ఆధారిత లైఫ్ సైన్సెస్ పరిశోధనకు భాగస్వామ్యం

హైదరాబాద్ , మేజర్ న్యూస్: మహీంద్రా యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ లైఫ్ సైన్సెస్, ఏఐ ఆధారిత బయోటెక్నాలజీ, ఔషధ ఆవిష్కరణ సంస్థ అయిన బోల్ట్జమన్ ల్యాబ్స్‌తో గురువారం మహీంద్రా యూనివర్సిటీ క్యాంపస్లో జరిగిన ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది. ఈ భాగస్వామ్యం కంప్యూటేషనల్ బయాలజీ, ఆధారిత డ్రగ్ డిస్కవరీ, లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అకాడెమియాఇండస్ట్రీ సహకారాన్ని బలోపేతం చేసే ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. యాజులు మెడూరి మాట్లాడుతూ ఈ అవగాహనా ఒప్పందం ద్వారా అకాడెమిక్ కట్టుదిట్టతను వాస్తవ ప్రపంచ అనువర్తనాలతో కలిపే భవిష్యత్‌కు సిద్ధమైన పరిశోధన వాతావరణాన్ని నిర్మించాలన్న మా కట్టుబాటును ప్రతిబింబిస్తోంది. బోల్ట్జమన్ ల్యాబ్స్‌తో భాగస్వామ్యం ద్వారా మా విద్యార్థులు పరిశోధకులు ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, కంప్యూటేషనల్ లైఫ్ సైన్సెస్ వంటి అత్యాధునిక రంగాలతో పని చేసే అవకాశాన్ని పొందుతారు.

# కోహెడ భూ బాధితులకు న్యాయం జరిగేంత వరకు బీజేపీ తరుపున పోరాడుతాం

## భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డా"బూర నర్సయ్య గౌడ్







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 12 ) :రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో ఏర్పాటు చేస్తున్న అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు చెందిన భూములను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా తమ ఆధీనంలోకి తీసుకోవడం అన్యాయమని భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డా"బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం ఆదిభట్ల సర్కిల్ తొర్రూరు డివిజన్ పరిధిలోని కోహెడ రెవెన్యూ సర్వే నెంబర్ 167/1 లో భూములు కోల్పోయిన రైతులకు తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు భూ భాధితులైన రైతులతో కలిసి భూములను పరిశీలించారు.అనంతరం బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఎస్సీ, బీసీ రైతులు సాగు చేసుకుంటున్న భూములను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు ఎంతో ఆవేదనకు గురవుతున్నారన్నారు.ఆ భూముల సాగుపైనే అధారపడి జీవిస్తున్న ఎంతో మంది రైతుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ ఏనాడూ వ్యతిరేకం కాదని,ప్రభుత్వం చేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని స్వాగతిస్తామన్నారు.కానీ అభివృద్ధి పేరిట రైతులకు అన్యాయం చేస్తుంటే సహించేది లేదన్నారు.ప్రభుత్వం స్పందించి రైతులకు తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించాలని, అలాగే హౌసింగ్ ప్లాట్స్ కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.రైతులు ఏ ఒక్కరు అధైర్య పడొద్దని ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని సూచించారు.భూ భాధిత రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా నిలబడి న్యాయం జరిగేంత వరకు రైతుల పక్షాన పోరాడుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ కొత్త రాం రెడ్డి, సీనియర్ నాయకులు బచిగళ్ళ రమేష్, కొండ్రు పురుషోత్తం, కందాల బల్దేవ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ ,విశాల్ గౌడ్, గుండా కృష్ణ యాదవ్, ఎలిమినేటి భరత్ రెడ్డి, బిక్షపతి, యూసుఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌పై సమీక్ష చేయాలి - తెలంగాణ మహిళలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 13న మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ (ఫేజ్–) డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను ఘనంగా ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, మహిళ, ట్రాన్స్‌జెండర్ సంఘాల ఐక్య కార్యాచరణ వేద ఒక సంఘీభావ చర్చా సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశం ద్వారా మూసీ నదీ తీర ప్రాంతాల ప్రభావిత ప్రజలు, మూసీ జనాందోళన్ పోరాటానికి మద్దతు ప్రకటించింది.అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో, మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్ వల్ల ప్రభావితమయిన, భవిష్యత్ లో ప్రభావితమయ్యే మహిళలతో ఐక్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ రూపకల్పన, అమలులో తొందరపాటు కనిపిస్తున్న ప్రక్రియలు, ఉల్లంఘనలు, ప్రజాస్వామ్య చర్చల లేమి, చట్టపరమైన లోపాలు వంటి అంశాలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తారు.1990ల చివరి దశ నుంచి వివిధ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు 'సుందరీకరణ' పేరిట మూసీ ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాయి. అయితే ప్రజలు ఆ ప్రయత్నాలను విజయవంతంగా ప్రతిఘటించారు.

## పలువురిని పరామర్శించిన పట్నం అవినాష్ రెడ్డి



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 12)షాబాద్ మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నాగని రామచంద్రయ్యను షాబాద్ మాజీ జెడ్పీటిసి,బిఆర్ఎస్ యువ నాయకుడు పట్నం అవినాష్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామచంద్రయ్య ను ఆయన నివాసానికి వెళ్లి గురువారం ఉదయం పరామర్శించారు. పాత్రికేయులు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కౌకుంట్ల రాజేందర్ రెడ్డి, సోలిపేట మాజీ సర్పంచ్ కావలి గోపాల్, సీనియర్ పాత్రికేయులు పొనమోని రమేష్ యాదవ్, ధర్పల్లి రవీందర్ గౌడ్, వెంకటేష్ యాదవ్, బర్క నరేందర్ తదితరులు ఉన్నారు. అనంతరం చర్లగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పడగంటి మహేందర్ రెడ్డి తల్లి మాణెమ్మ మృతి చెందిన విషయం తెలిసి గ్రామానికి వెళ్లి మాణెమ్మ మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వనదేవతలకు ఇర్విన్ మాజీ సర్పంచ్ ప్రత్యేక పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో గురువారం ప్రజలు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ తమ కుటుంబీకులు, బంధువులతో కలిసి వ్యవసాయ పొలం వద్దకు చేరుకొని గ్రామస్థులంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామస్థులు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు వనమహోత్సవంలో భాగంగా వనదేవతలకు పూజలు నిర్వహించారు. అనంతరం తమ తమ కుటుంబీకులు, బంధువులతో కలిసి వ్యవసాయ పొలాల వద్ద ఉత్సాహంగా గడిపారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజలు వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## నూతన వధూవరులకు బికెఆర్ దంపతుల ఆశీస్సులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): మాడ్గుల మండలం శెవ్వ సుమతమ్మ శ్రీశైలంయాదవ్ దంపతుల కుమార్తె వివాహం నల్లవెల్లి చౌరాస్తాలోని ఓ ఫంక్షన్‌హాల్లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భట్టు అనురాధరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్‌యాదవ్ తెలిపారు. అదేవిధంగా కొల్కులపల్లి గ్రామానికి చెందిన వడ్డేపల్లి హేమలత, పర్వతాలు దంపతుల కుమార్తెఅనూష, ఇదే గ్రామానికి చెందిన మట్ట నర్సింహ్మాగౌడ్ దంపతుల కుమారుడు శివగౌడ్‌తో నిర్వహించగా ఈ కార్యక్రమానికి నర్సాయపల్లి సర్పంచ్ కొత్త జ్యోతిపాండుగౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు దుర్గాప్రసాద్‌యాదవ్ పేర్కొన్నారు. వధూవరులను ఆశీర్వదించినవారిలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు మొగుతాల చంద్రయ్యగౌడ్, ఎర్కలి యాదయ్య, గుమ్మడవెల్లి జంగయ్య, మట్ట వెంకటేష్, మట్ట యాదయ్య, వడ్డేపల్లి యాదయ్య, పంజుగుల ప్రభాకర్ తదితరులు ఉన్నట్లు ఆయన వివరించారు.

## కెజిబివిలో పదవతరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 12): మాడ్గుల మండల కేంద్రంలోని కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో పదవతరగతి పూర్తిచేసుకొని ఈనెల 14నుండి వార్షిక పరీక్షలకు హాజరయ్యే 43మంది విద్యార్థినీలకు తెలంగాణ మలిదశ ఉధ్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసున విష్ణునేత సొంత నిధులతో పరీక్షా ప్యాడ్లు, జామెట్రి బాక్స్‌లను సమకూర్చారు. ఈ మేరకు గురువారం కెజిబివి ఆవరణలో కెజిబివి ప్రిన్సిపల్ రేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మసున విష్ణునేతతో కలిసి మాడ్గుల ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థినీలకు పరీక్షా



సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదవతరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థీనీలకు వారు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉపసర్పంచ్ శరత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, సౌకర్యాల కల్పనలో దాతలు, స్వచ్ఛంద సంస్థలను సంప్రదించి అభివృద్ధికి కృషిచేస్తున్న మసున విష్ణు యువతకు ఆదర్శమన్నారు. కెజిబివి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి అందజేసి తోడ్పాటునివ్వడం ఆనందంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానికులు కోనాపురం రాజు, లవకుమార్, కెజిబివి ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.